**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:208 | volume::1, Issue:208 | బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## కేరళ పేరును "కేరళం"గా

### మార్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం కేరళ రాష్ట్ర పేరును అధికారికంగా "కేరళం"గా మార్చేందుకు ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. భాషా ఆధారంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి "కేరళం" పేరుకు అధికారిక గుర్తింపు ఇవ్వాలనే డిమాండ్ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేరళ శాసనసభ జూన్ 24, 2024న రాష్ట్ర పేరును మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మొదటి ప్రతిపాదనను పరిశీలించి కొన్ని సాంకేతిక మార్పులను సూచించింది. అనంతరం శాసనసభ రెండోసారి సవరణలతో తీర్మానం ఆమోదించింది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో ఉన్న అన్ని భాషల్లో రాష్ట్ర పేరును "కేరళం"గా మార్చాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్రాన్ని కోరారు. గతంలో కూడా శాసనసభ ఇదే అంశంపై తీర్మానం ఆమోదించింది. రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపు, మలయాళ భాషతో ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా "కేరళం" పేరు అధికారికంగా ఉండాలని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర అధికారిక పేరులో మార్పు కోసం కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం అమలుకు తదుపరి పరిపాలనా చర్యలు చేపట్టనున్నారు.

## కలంకారీ కళాకారులతో రాష్ట్రపతి భేటీ




**న్యూఢిల్లీ:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో కలంకారీ కళాకారులను కలుసుకుని వారి కళా ప్రదర్శనను వీక్షించారు. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహిస్తున్న కళా ఉత్సవం కళాకారుల నివాస కార్యక్రమం కింద ఈ కళాకారులు అక్కడే నివసిస్తూ తమ సాంప్రదాయ కళను ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి వారి పనితీరును ఆసక్తిగా పరిశీలించారు. రాష్ట్రపతి భవన్లో జరుగుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమం దేశంలోని సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా కొనసాగుతోంది. కళాకారులు తమ కలంకారీ చిత్రాల రూపకల్పన, రంగుల వినియోగం, సంప్రదాయ శైలుల వివరాలను రాష్ట్రపతికి వివరించారు. వారి చేతి పనితనాన్ని రాష్ట్రపతి అభినందించారు. కలంకారీ కళ భారతీయ సాంస్కృతిక వారసత్వంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. సహజ రంగులతో వస్త్రాలపై చిత్రాలు వేయడం ఈ కళ ప్రత్యేకత. ఇలాంటి కళలను సంరక్షించడం, ప్రోత్సహించడం ద్వారా యువతలో సాంప్రదాయ కళలపై ఆసక్తి పెరుగుతుందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. కళా ఉత్సవం వంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన కళాకారులకు వేదికగా నిలుస్తున్నాయి. సంప్రదాయ కళల పరిరక్షణకు రాష్ట్రపతి భవన్ తీసుకుంటున్న ఈ ప్రయత్నం కళాకారుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

## ఝార్ఖండ్‌లో కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్



**ఛత్రా:** ఝార్ఖండ్‌లోని ఛత్రా జిల్లాలో ఎయిర్ అంబులెన్స్ కుప్పకూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని కలిగించింది. కాలిన గాయాలతో తీవ్ర పరిస్థితిలో ఉన్న రోగిని రాంచీ నుంచి ఢిల్లీకి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని పౌర విమానయాన ప్రధాన డైరెక్టరేట్ అధికారులు ధృవీకరించారు. రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్‌కు చెందిన బీచ్‌క్రాఫ్ట్ సి-90 విమానం సోమవారం సాయంత్రం 7:11 గంటలకు రాంచీ నుంచి బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వాతావరణం ప్రతికూలంగా మారడంతో మార్గం మార్చాలని పైలట్లు కోల్‌కతా వైమానిక రవాణా నియంత్రణ కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే రాత్రి 7:34 గంటలకు విమానంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అనంతరం వారణాసికి ఆగ్నేయంగా సుమారు 100 నాటికల్ మైళ్ల దూరంలో విమానం అదృశ్యమైనట్లు గుర్తించారు. చివరకు ఛత్రా జిల్లా సిమారియా బ్లాక్‌లోని కసారియా అటవీ ప్రాంతంలో విమానం కూలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. విమానంలో గ్యాస్ సిలిండర్ పేలుడు వల్ల 63 శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న సంజయ్ కుమార్ (41)ను మెరుగైన వైద్యం కోసం ఢిల్లీకి తరలిస్తున్నారు. అతనితో పాటు డాక్టర్ వికాస్ కుమార్ గుప్తా, పారామెడిక్ సిబ్బంది సచిన్ కుమార్ మిశ్రా, సహాయకులు అర్చన దేవి, ధూరు కుమార్, సీనియర్ పైలట్ కెప్టెన్ వివేక్ వికాస్ భగత్, కోపైలట్ కెప్టెన్ సవరాజ్‌దీప్ సింగ్ ప్రయాణిస్తున్నారు ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను విమానయాన అధికారులు సమగ్ర దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నారు.

## ట్యాంక్‌బండ్‌పై ఆత్మహత్యాయత్నం అడ్డుకున్న పోలీసులు



**-కుటుంబ కలహాలతో మహిళ తీవ్ర మనస్తాపం...**
**-ఇద్దరు కుమారులతో హుస్సేన్‌సాగర్‌లో దూకేందుకు యత్నం...**
**-అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు ప్రాణాలు కాపాడారు...**

**హైదరాబాద్:** కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ మహిళ తన ఇద్దరు కుమారులతో కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించిన ఘటన హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై చోటుచేసుకుంది. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తంగా స్పందించడంతో ముగ్గురి ప్రాణాలు నిలిచాయి. జియాగూడ ఎంసీహెచ్ కాలనీకి చెందిన బి. ప్రతివ (28) తన కుమారులు అనిష్ (10), జస్వంత్ (7)తో కలిసి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. తెలంగాణ అమరవీరుల స్థూపం సమీపంలో వారు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు వారిని ప్రశ్నించారు. విచారణలో భర్తతో తరచూ గొడవలు జరుగుతున్నాయని, విసిగిపోయి పిల్లలతో కలిసి హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించింది. వెంటనే స్పందించిన పోలీసులు తల్లీకుమారులను సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య ఆమె సమస్యలను శ్రద్ధగా విని కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం తదుపరి చర్యల కోసం వారిని కుల్సుంపురా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల సకాల స్పందనతో మూడు ప్రాణాలు నిలిచాయని అధికారులు తెలిపారు. కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వారు ఆత్మహత్య వంటి దారుణ నిర్ణయాలు తీసుకోకుండా స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం..




**డెస్క్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే రెండు రోజులు జల్లులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఫిబ్రవరి 24 ఉదయం వరకు అదే ప్రాంతంలో కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి సుమారు 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఇది తూర్పు దిశగా కదులుతూ వచ్చే 24 గంటల్లో బలహీనపడే అవకాశముందని పేర్కొన్నారు. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి మరాత్వాడ వరకు ఉన్న ద్రోణి కూడా ప్రభావం చూపుతోంది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం ప్రాంతాల్లో మంగళవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బుధవారం కూడా ఇదే తరహా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. గురువారం నుంచి పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో కూడా మంగళవారం, బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడవచ్చని అధికారులు తెలిపారు. గురువారం నుంచి వర్షాలు తగ్గే అవకాశముంది. రాయలసీమ ప్రాంతంలో మంగళవారం, బుధవారం ఒకటి లేదా రెండు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. గురువారం పొడి వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. రాబోయే మూడు రోజుల్లో కోస్తాంధ్ర రాయలసీమల్లో కనిష్ట ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని వెల్లడించారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం, దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి మరాత్వాడ వరకు కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో తెలంగాణలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళవారం, బుధవారం కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ పడవచ్చని హెచ్చరించారు. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని సూచించారు. గురువారం నుంచి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రజలు ఉరుములు, మెరుపుల సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## నోయిడాలో యువకుడి దారుణ హత్య



**నోయిడా:** ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడా ఎకోటెక్-1 ప్రాంతంలో యువకుడి హత్య సంచలనం సృష్టించింది. నితిన్ అనే యువకుడిని ముగ్గురు దుండగులు ఇంటి సమీపంలోనే తుపాకీతో కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, నితిన్‌ను ముందుగానే లక్ష్యంగా చేసుకున్న దుండగులు అతడిని వెంటాడి, అత్యంత సమీపం నుంచి కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. కాల్పుల అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. గాయపడ్డ నితిన్‌ను ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసుల అనుమానం ప్రకారం పాత కక్షలే ఈ హత్యకు కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన సీసీ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. కాల్పుల దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సమాచారం. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని అధికారులు తెలిపారు.

## గాడ్కోల్ గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం వద్ద నీటి సమస్య లేకుండా బోరు తవ్వకాలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 24**సిరికొండ మండలం గడ్కోల్ గ్రామపంచాయతీ పాలకవర్గం వచ్చే వేసవికాలం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం వద్ద ఎలాంటి నీటి ఎద్దడి ఉండకుండా బోరు బావి తవ్వకం జరుగుతుందని గ్రామ సర్పంచ్ సంద్ర లతా శంకర్ ఉప సర్పంచ్, రొక్కం సంపత్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు,, వార్డ్ నెంబర్లు పాప గంగారెడ్డి, తలారి హేమంత్,కొమ్మటి గంగాధర్, ఒడ్డెం మౌనిక,అరిగెల సావిత్రి, గుద్దేటి లక్ష్మి, గంభీరావుపేట్, అఖిల్ బుక్యగంగాధర్, మేకల సంధ్య, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్స్ స్కాలర్షిప్ కి గుగ్గిళ్ళ పాఠశాల విద్యార్థి ఎంపిక



**-విద్యార్థి ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తుల హర్షం వ్యక్తం....**

**బెజ్జంకి, ఫిబ్రవరి 24(మన వార్త ప్రతింజ్ )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 8వ తరగతి విద్యార్థి కొంకటి భువనేశ్వర్ కేంద్రస్థాయిలో జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పథకం 2025 సంవత్సరం గాను నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ స్కాలర్షిప్ కు ఎంపికైనట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మమతా గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ యొక్క స్కాలర్షిప్ కేంద్ర ప్రభుత్వం చే అమలు చేయబడే ఒక విద్యార్థి వేతన పథకమని, ఎనిమిదవ తరగతి చదివే ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి వారి ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ ఒక్క పరీక్షల్లో నిర్వహిస్తారు ఈ యొక్క పరీక్షల్లో ఎంపికైన విద్యార్థికి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి, ప్రతిభ స్కాలర్షిప్ రావడానికి భువనేశ్వర్ నిరంతరం కృషి చేశాడని, పట్టు దలతో ఉన్నత చదువులు చదవాలని తెలిపారు. ఈ యొక్క కేంద్రస్థాయిలో జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పథకంలో ఎంపికైన విద్యార్థికి 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ (12వ తరగతి ) వరకు స్కాలర్షిప్ అందుతుందని తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓదయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్..



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 24 ( మన వార్త ప్రతినిధి)** నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్ష కు సంబంధించి చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని స్థానిక తహశీల్దార్ మాలతి, ఎగ్జామ్ చీఫ్ సూపరిశీడెంట్ ప్రసాద్ రావు శర్మ పరిశీలించారు, తెలంగాణ మాటలు పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ పరీక్ష కేంద్రంలోని పరీక్ష రాయనున్నారు, 462 మంది జనరల్ విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా 169 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మసీదులకు కాకుండా సమయపాలన పాటిస్తూ పరీక్షలను నెమ్మదిగా రాసుకోవాలని పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఉదయం 9 గంటలకు పరీక్షలు ప్రారంభమవుతాయి కాబట్టి పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని వారు సూచించారు.

## నిత్యవసర సరుకులు 25, కిలోల బియ్యం అందజేసిన తహసిల్దార్

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...**

**ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:24 (మన వార్తా ప్రతినిధి)** బాధితునికి కేకే మహేందర్ రెడ్డి తరపున పదివేల నగదు ఆర్థిక సాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా




ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో హై వోల్టేజ్ తో ఆటో డ్రైవర్ బెస్త మల్లేశం కు చెందిన ఇళ్ళు టీవీ విద్యుత్ వైర్లు, తదితర సామాన్లు ఖాళీ బూడిద అయ్యాయి అదేవిధంగా గ్రామంలో మరో 12 మంది విద్యుత్ మీటర్లు కాలిపోయి ఆర్థికంగా నష్టపోయారు,ఈ విషయం తెలుసుకొని మంగళవారం ఎల్లారెడ్డిపేట తహాసిల్దార్ సుజాత ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం బెస్త మల్లేశం, ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు, తహసిల్దార్ సుజాత,నిత్యవసర సరుకులతో పాటు 25, కిలోల బియ్యాన్ని బాధితుడు బెస్త మల్లేశం,కు అందజేశారు, అదేవిధంగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, తరపున 10 వేల నగదు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, అందజేశారు ,హై వోల్టేజీ వల్ల మల్లేశం, కుటుంబం రోడ్డున పడ్డారని వీరిని వెంటనే సెస్ అధికారులు వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,స్థానిక సర్పంచ్ అందె సుభాష్, ఉప సర్పంచ్ జెజ్జరి దేవరాజు ముదిరాజ్,దండు శ్రీనివాస్, ముదిరాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, ఏఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

## నేటి నుండి వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



**-ప్రసన్న వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి...**

**రాయపోల్ ఫిబ్రవరి 24 మన వార్త:**ప్రతి సంవత్సరం పాల్గుణ మాసంలో దశమి, ఏకాదశి తిథుల్లో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రసన్న వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి వీరభద్రుడి ఆలయం ముస్తాబైందిమూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. గుడిని అందంగా అలంకరించారు. మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, దొడ్లపల్లి, సయ్యద్ నగర్,బేగంపేట, రామారం తదితర గ్రామాలతో పాటు, దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో భక్తులు ఈ బ్రహ్మోత్సవాలకు తరలివస్తారని అన్నారు. ఉత్సవాల్లో భాగంగామొదటి రోజు బుధవారం ఉదయం ఆలయ ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, పుణ్య వచనం, మాతృకా, అంకురార్పణము, రుత్విక్ సన్నాసము తరతర కార్యక్రమాలు కొనసాగనున్నాయి. గురువారం అన్న పూజ ఆకుల పూజ సాయంత్రం ఉమామహేశ్వరుల కల్యణ మహోత్సవం, రాత్రి సుంకు భద్రకాళి ఆవాహనం తదితర కార్యక్రమాలు నిర్వహి స్తారు. శుక్రవారం రోజు ఉదయం అగ్నిగుండాల కార్యక్రమంతో పాటు స్వామి వారిని ఉత్సవ రథంపై ఊరేగించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సిద్ధం చేసిన ఉత్సవ రథం ఆనవాయితీగా కొనసాగుతుంది సర్పంచ్ రాజా గారి రేణుక రాజా గౌడ్



ప్రతీ సంవత్సరం ఆనవాయితీగా మా గ్రామంలో వీరభద్రుడి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నాం. ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. పురోహితుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా గ్రామాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

## హశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట ఉచిత కంటి శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ ఆవరణలో ప్రారంభించారు



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:24(మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామంలోని సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్ వారు ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజ్ యాదవ్ మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు ఉప సర్పంచ్ డాక్టర్ నవనీత్ మరియు వీరితోపాటు గ్రామస్తులు ఇట్టి కంటి ఉచిత వైద్య శిబిరానికి హాజరై విజయవంతం చేశారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మరియు ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జి, సత్యనారాయణ స్వామి, కి ప్రత్యేకంగా గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ సతీష్ సెక్రెటరీ రమేష్,జల్పతిరెడ్డి, రాజు, వెంకట్రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న నక్క సంతోషి రాములు గౌడ్



**గజ్వేల్ ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15 వ వార్డ్ కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం వైభవంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు ప్రతి ఒక్కరికి అమ్మ అనుగ్రహం ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్,గౌడ సంఘం నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజును కలిసిన భూ నిర్వాసితులు...



**రామాయంపేట ఫిబ్రవరి 24 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన భూనిర్వాసితులు మంగళవారం కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిశారు. మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రామాయంపేటలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్న విషయం తెలిసిందే.. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములు కోల్పోతున్న బాధితులకు రిజిస్ట్రేషన్ విలువను బట్టి మూడంతలు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా, అధికారులు నిర్లక్ష్యం వహించారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2019 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ విలువ గజం కు 5000 రూపాయలు ఉండగా, దాన్ని మూడంతలుగా 15 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, కేవలం ఎనిమిది వందల రూపాయలకు గజం చెల్లించారని ఆధారాలతో సహా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం భూనిర్వాసితులకు వ్యవసాయం, వ్యవసాయేతర భూములకు సమానంగా గజం చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, గ్రామస్తులు దోమకొండ రాములు, మద్దేల రమేష్, ఎర్రం నాగరాజు, పటేరి రాము, కాముని శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కు బిజెపి ఎప్పుడు వ్యతిరేకమే...



**-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు...**

**రామాయంపేట ఫిబ్రవరి 24 ( మన వార్త ప్రతినిధి)** బిజెపి మొదటి నుండి కాంగ్రెస్కు వ్యతిరేకమని వార్డు స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కాంగ్రెస్కు వ్యతిరేకంగానే పోరాడుతామని ముక్త్ కాంగ్రెస్ మా సిద్ధాంతమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు తెలిపారు, రామాయంపేట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు ఎవరు కూడా విమర్శించొద్దని కాంగ్రెస్కు వ్యతిరేకంగానే ఆయన ఓటు వేయడం జరిగిందని వేరే దురాలోచన ఎంపీ రఘునందన్ రావుకు లేదని అనవసరంగా రఘునందన్రావు ను విమర్శిస్తే ఊరుకునేది లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిజెపి ఎప్పుడు వ్యతిరేకమైనని రఘునందన్ రావు తన ఓటును కాంగ్రెస్కు వ్యతిరేకంగా వేయడం జరిగిందని రఘునందన్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సిగ్గుచేటని ఆయన తెలిపారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తు ఆర్థిక సహాయం చేస్తున్న డోకూరి ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి ఫిబ్రవరి 24 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొకురాల ప్రకాష్ గౌడ్ తండ్రి మొకురాల జంగయ్య మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వార మృతుడి కుటుంబానికి ఆర్థిక సహయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి,మండల మాజీ ఎంపీపీ లక్ష్మిదేవి రఘు రాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,వార్డ్ మెంబర్ రేణు రెడ్డి,వార్డ్ మెంబర్ శెట్టి రాజశేఖర్,బొడ్డే కిషన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పామ్ మధుసూదన్ రెడ్డి,మట్ట అంజయ్య,మాజీ వార్డ్ మెంబర్ ఏదుల మహేష్,పవన్ వాల్మీకి,తదితరులు పాల్గొన్నారు.

## కుల హత్య నిందితులను శిక్షించాలని నిరసన ర్యాలీ




**జహీరాబాద్, ఫిబ్రవరి 24 (మన వార్త):** కుల వివక్ష తో పసి పాపను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో రజక కులస్తులను దేవాలయంలోకి రానీయకుండా అడ్డుకుంటూ, పసి పాపను కాలితో తన్నితె పాప చనిపోయిన సంఘటనను నిరసిస్తూ సోమవారం రాత్రి జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో క్రొవ్వత్తి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ జహీరాబాద్ ప్రధాన రహదారి గుండా జరిపి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముగించారు. ర్యాలీలో పాల్గొన్న జ్యోతి పండాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ కులం అనే భావనతో రజకులను గుడిలోకి రానీయకుండా అడ్డుకోవడమే కాకుండా, మానవత్వం మరిచి నెలల వయస్సు ఉన్న పసి పాప ను తన్ని ఆమె మరణానికి కారణమైన సంఘటన దారుణమని, అది రాక్షసత్వాన్ని తలపిస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, బీసీ జేఏసీ నాయకులు చంద్రశేఖర్ మడివాల్, వెంకటేశం, రాజ్ కుమార్, ఆశప్ప, శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

**-అన్ని దానాల కన్నా మిన్న అన్నదానం నంగునూరి సత్యనారాయణ...**

**గజ్వేల్ ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద




ప్రతివారం నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని ప్రతి మంగళవారం దాతల సహకారంతో పులిహోర పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వివిధ సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ సేవా భావం దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్, ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్ ఉమేష్, దూబగుంట లక్ష్మణ్, నంగునూరి విజయ్, నంగునూరు సత్యనారాయణ దంపతులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములఘాట్ రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన

**-నిందితులను కటినంగా శిక్షించాలి రజక సంఘం నాయకులు...**

**గజ్వేల్ ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ అండ్ ఆర్ కాలనీ వేములఘాట్



రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ప్యాట బాబు, శివలింగు కృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో రజక కుటుంబానికి చెందిన 2 నెలల పసికందును పొట్టన పెట్టుకున్న నిందితులను కటినంగా శిక్షించాలని,లేని యెడల గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి నాగర్ కర్నూల్ వరకు పాదయాత్ర చేసి నిందితులకు శిక్ష పడేవరకు పోరాటం చేస్తామని,బాధితులకు 20, లక్షల రూపాయలు తక్షణం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు

## టూరిజం మాస్టర్ ప్లాన్ ను 2 రోజులలో సిద్ధం చేయాలి...



**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24** టూరిజం మాస్టర్ ప్లాన్ తయారీలో భాగంగా మంగళవారం రోజు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో రెండు రోజులలో ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు . రాచకొండ , భువనగిరి ఫోర్ట్ , మహదేవ్ పూర్ , యాదాద్రి టెంపుల్ , కొలనుపాక , మత్స్యగిరి టెంపుల్ , ఇంకా ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇట్టి ప్రణాళిక లు ఎం.ఎస్ ఓయాన్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు రూపొందిస్తారని తెలిపినారు. ఈ కార్యక్రమం లో టూరిజం అధికారి ధనంజనేయులు , అసిస్టెంట్ డైరెక్టర్ ఓంప్రకాష్ , టూరిజం రామ మూర్తి , మున్సిపల్ కమిషనర్ పోచంపల్లి యాదగిరిగుట్ట భువనగిరి పాల్గొన్నారు.

## జాలిగామలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**-ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న నక్క సంతోషి రాములు గౌడ్...**

**గజ్వేల్ ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గౌడ



సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా మంగళవారం, రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం,అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15 వ వార్డ్ కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం వైభవంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు ప్రతి ఒక్కరికి అమ్మ అనుగ్రహం ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్గౌడ సంఘం నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** మండలం లోని దామెర గ్రామానికి చెందిన గొర్రె లింగయ్య (80)గడ్డి మందు తాగి మరణించాడు.ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వ్యవసాయం చేసుకొని జీవించేవాడు రెండు నెలల క్రితం కాలు విరగడం తో ఇంటిలోనే ఉంటున్నాడు. కాలు అతకదనే అనుమానం తో జీవితం పై వీరేక్తి చెంది రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగగా యం జి యం దవాఖాన కు తీసుకపోయారు. ఈ రోజు ఉదయం మరణించడం తో పోస్ట్ మార్టం చేసి ఇంటికి తరలించడం జరిగిందని తెలిపారు.

## గంగారం తండా గ్రామానికి రేషన్ షాప్ కేటాయించాలి



**కొడిమ్యాల:ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలం లోని గంగారాం తండాకి నూతన రేషన్ షాప్ కేటాయించాలని జగిత్యాల RDO మధుసూదన్ కి వినతిపత్రం సమర్పించిన గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్ మాట్లాడుతూ సుమారు 260 గిరిజన కుటుంబాలు నిత్యం పక్క గ్రామపంచాయతీ కి వెళ్లి సరుకులు తీసుకురావడం ఇబ్బంది కలగకుండా చూసి నూతన రేషన్ షాపును మంజూరు చేయగలరని కోరారు

## రైతు భరోసా ఇక లేనట్లేనా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్

**కొడిమ్యాల ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** మొన్నటి మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసా పై ప్రస్తావిస్తారనుకొని చిన్న సన్నకారు రైతులు ఎదురు చూశారు..డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతు భరోసా డబ్బులను ఇప్పటివరకు కూడా ఇవ్వలేదు.KCR ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరోనా సమయంలో కూడా రైతుబంధు డబ్బులు వేసి రైతుల పక్షపాతిగా నిలిచింది కేసీఆర్ మాత్రమే అని అన్నారు.ఫిబ్రవరి 4న మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 5న నాట్లు పూర్తి అయ్యేలోపు వేస్తామన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికైనా రైతు భరోసా నిధులను విడుదల చేసి చిన్న సన్నకారు రైతులను ఆదుకోవాలని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ అన్నారు..

## దేవాలయ భద్రతకు సీసీ కెమెరాలు..



**-దాతల సేవలను అభినందించిన ఎస్సై,సర్పంచ్...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 24 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్,గ్రామ సర్పంచ్ మామిడి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కుల సంఘాలకు చెందిన దేవాలయాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇల్లంతకుంట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించగానే గౌడ కులస్తులు వెంటనే స్పందించి అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ముత్యం మల్లయ్య కుమారుడు ముత్యం ప్రశాంత్ తన సోదరుడు వెంకటేశం జ్ఞాపకార్థం సీసీ కెమెరాలను విరాళంగా అందించడం హర్షించదగ్గ విషయమని ఎస్సై అభినందించారు. గ్రామ సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ ఇతర కుల సంఘాలు కూడా ఇదే విధంగా తమ దేవాలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముందుకు వచ్చే దాతలకు గ్రామపంచాయతీ తరఫున సముచిత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య,ఉపాధ్యక్షుడు అంతటి రమేష్,మాజీ అధ్యక్షులు అంతటి బాలయ్య, రాజయ్య, బండారి సత్తయ్య,మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్,ముంజ భాస్కర్,బండారి శ్రీనివాస్,వార్డు సభ్యులు అంతటి శ్రీకాంత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో పసిపాప మరణం అమానుషం



**-బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారి నరేష్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 24**నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మరణించడం అమానుషమని నిజామాబాద్ బాద్ రూరల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారి నరేష్ అన్నారు. జాతరకు వెళ్లిన రజక దంపతులు గణేష్ మౌనిక రెండు నెలల వారి పసిబిడ్డ తల్లి చెల్లిపై దాడి చేయగా ఈ దాడిలో పాప ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారణకరం అత్యంత విషాదకరమైన మరియు ఈ ఘటనపై మనం బీసీలమందరము ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ యొక్క దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మునుముందు బీసీలకు అండగా ప్రభుత్వం నిలవాలని ఈ సందర్భంగా బండారి నరేష్ డిమాండ్ చేశారు.

## మాజీ ప్యాక్స్ డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం..



**-50 కిలోల బియ్యం అందజేత..**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 24 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన మాజీ ప్యాక్స్ డైరెక్టర్ కట్టపోచయ్య అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఇల్లంతకుంట గౌడ సంఘం సభ్యులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ కట్టపోచయ్య మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబం ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. సంఘం తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య,ఉపాధ్యక్షుడు అంతటి రమేష్,మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్,అంతటి బాలయ్య,శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడ లింగయ్య,సారా రమేష్,చందు,పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ హైస్కూల్లో పరీక్ష పాడ్స్ అందజేసిన మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్...




**చేగుంట ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 85 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ ఇవ్వడం జరిగింది, మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తన గ్రామంలో ప్రతిసారి హై స్కూల్ లో పరీక్ష అట్టలు అందజేయడం జరుగుతుందని, మరియు ఈ సంవత్సరం పదవితరగతి పాస్ అయినవారికి 550 మార్కులు పైన వచ్చిన వాళ్లకు 2000 రూపాయలు నగతు బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సహాయం విద్యార్థులకు మంచిగా చదవడానికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కిషన్, విట్టల్ రెడ్డి, నర్సింలు,దామోదర్, గిరిధర్. శ్రీనివాస్. శంకర్, సలీం,రాములు, స్వప్న, సౌజన్య, వీణ, సంతోషిమాత. లక్ష్మణ్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారులి

## వాసవి నగర్‌లో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**-ఫీల్డ్ విజిట్ పౌర సమస్యలపై సమీక్ష త్వరితగతిన పరిష్కారానికి హామీ...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 24 మన వార్త :**అల్వాల్ పరిధిలోని వాసవి నగర్‌లో నివాసితులు ఎదుర్కొంటున్న పౌర సమస్యలపై మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఫీల్డ్ విజిట్ కాలనీలో కొనసాగుతున్న పలు సమస్యలను స్వయంగా పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్షాల కారణంగా చోటుచేసుకున్న నీటి నిల్వ రహదారుల వెంట పెరిగిన చెట్ల కొమ్మలు కత్తిరించకపోవడం, పాతబడిన మురుగునీటి కాలువ సీవర్ లైన్ పునర్నిర్మాణం అవసరం, అలాగే విద్యుత్ స్తంభాల స్థాన మార్పు వంటి అంశాలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు తెలిపిన సమస్యలను గమనించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. కాలనీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఈ ఫీల్డ్ విజిట్ ద్వారా దృష్టి సారించడం పట్ల వాసవి నగర్ నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖలు స్పందించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

## కుల ఉన్మాద హత్యలను ఖండించాలి..

**-బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ దిష్టిబొమ్మ దగ్ధం..**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 24 (మన వార్త ప్రతినిధి):**నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా జరిగిన



ఘటనలో రజక కులానికి చెందిన రెండు నెలల పసికందు మృతి చెందడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కుల ఉన్మాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య మాట్లాడుతూ జాతి,కుల అహంకారంతో జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబంపై జరిగిన దాడిని పూర్తిస్థాయిలో విచారించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక పోలీస్ అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఈ దుర్ఘటన నివారించవచ్చని ఆరోపించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,వారికి తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎలవేని రమేష్,పెద్దలింగాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పసుల నరేష్,రజక సంఘం అధ్యక్షుడు ఇల్లంతకుంట పర్శరాములు,సాయి,చందు,రమేష్,అనిల్,శ్రీనివాస్,రజినీకాంత్,పరిచయ రాజు,రజక సంఘం యువ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూడు తీర్మానాలతో మున్సిపల్ మొదటి సమావేశం ప్రారంభం



**జహీరాబాద్, ఫిబ్రవరి 24 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం మూడు అభివృద్ధి కార్యక్రమాల తీర్మానాలతో ప్రారంభమైంది. నూతన కౌన్సిల్ ఏర్పడ్డ మొదటిసారి జరిగిన కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ హాజరయ్యారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీష, కమిషనర్ జైత్ రాం, తహశీల్దారు దశరథ్, మున్సిపల్ కార్యాలయ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో పాల్గొన్నారు. పురపాలక సంఘం డంపింగ్ యార్డు చదును చేయుటకు 10 లక్షల రూపాయలు, వీధి దీపాల కొనుగోలుకు, 10 లక్షల రూపాయలు, శానిటేషన్ విభాగం ట్రాక్టర్ల మరమ్మత్తులకు 10 లక్షల రూపాయల చొప్పున అంచనా ఖర్చును చేయుటకు కౌన్సిల్ తీర్మానంతో ఆమోదించారు. పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ తమ వార్డులలో మురికి కాలువలు, వీధి లైట్లు, రోడ్లు సరిగ్గా లేవని, మంచినీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని, వెంటనే ప్రజల సమస్యలను తొలగించాలని చైర్మన్ ను, కమిషనర్ ను కోరారు. వార్డు నంబర్ 35 కౌన్సిలర్ పర్వీన్ బేగం మాట్లాడుతూ ఐడిఎస్ఎంటి కాలనీలో నివాసాలకు విద్యుత్తు మీటర్లు ఇవ్వడం లేదని, ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాలని, మూతపడ్డ గల్లి దవాఖానను కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5.50 లక్షల ఎల్ఓసి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 24 మన వార్త :** ఆర్థికంగా బలహీన వర్గాలకు వైద్య సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 5,50,000 విలువైన ఎల్ఓసి పత్రాలను మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. అల్వాల్ డివిజన్ హరిజన్ బస్తీకి చెందిన వెంకటేష్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం 2,25,000 మంజూరు చేసింది. అలాగే ఎస్పి నగర్లోని బాలాజీ ఫంక్షన్ హాల్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ నదీమ్ కూడా అనారోగ్యంతో చికిత్స పొందుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం 3,25,000 మంజూరు చేసింది. మొత్తం 5,50,000 విలువైన ఎల్ఓసి పత్రాలు మంజూరయ్యాయి. ఈ పత్రాలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మరియు అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు వైద్య చికిత్స భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు. అవసరమైన ప్రతి సందర్భంలో తన కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. తమ కష్టకాలంలో వెంటనే స్పందించి సహాయం అందించిన ఎమ్మెల్యేకి లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రావుట్ల గ్రామ ప్రజలు డ్రైనేజీ కోసం సర్పంచ్ కి వినతి పత్రం అందజేత



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 24** సిరికొండ మండలం రావుట్ల గ్రామ ప్రజలు పోచమ్మ గల్లి వసూలు నూతన డ్రైనేజీ కోసం రావుట్ల గ్రామ సర్పంచికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లు భాశెట్టిదాస్, బేల్దారి కిషన్ , సాయి, కుమ్మరి సతీష్,భజన్న గారి శుభాష్, బెల్దరి కిషన్. తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ మూడ్ గణేష్ ను సన్మానించిన పాత్రికేయులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 24( మన వార్తా ప్రతినిధి )** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్కు పాత్రికేయుల ఘన సన్మానం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ నూతనంగా ఎన్నికైన మేయర్ ని స్థానిక పాత్రికేయుల బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమం నగరంలో ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాత్రికేయులు చంద్రగిరి అపర్ణ మాట్లాడుతూ, నగర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారంలో మేయర్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మరియు రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని తెలిపారు. మీడియా ప్రతినిధులతో సమన్వయం కొనసాగిస్తూ, ప్రజల సమస్యలను త్వరితగతినపరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, యువ పాత్రికేయులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మేయర్ కి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనుల్లో నిర్లక్ష్యం దిమ్మ కూలి బాలుడికి తీవ్ర గాయాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 24( మనవార్త ప్రతినిధి )** విద్యానగర్ కాలనీ పంచాయతీ ఆఫీస్ లోపల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ) కింద చేపట్టిన పనుల్లో నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం చోటుచేసుకుంది. పథకం కింద నిర్మించిన దిమ్మ (కాంక్రీట్ నిర్మాణం) అకస్మాత్తుగా విరిగి పడటంతో సమీపంలో( టి సాత్విక్10సం)ఆడుకుంటున్న ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం, పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా చేయడంతో దిమ్మ బలహీనంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఈ ప్రమాదంలో బాలుడి రెండు కాళ్లు విరిగినట్లు వైద్యులు తెలిపారు. గాయపడిన బాలుడిని వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి స్థిరంగా ఉన్నప్పటికీ, ఇంకా వైద్య పర్యవేక్షణలోనే ఉన్నాడు. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల పర్యవేక్షణలో ఉన్న అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఆరోపిస్తూ, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టినట్లు సమాచారం. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సైబర్ భద్రతపై అవగాహన కల్పించిన అధికారులు




**శ్రీరంగాపురం ఫిబ్రవరి 24 : (మన వార్త ప్రతినిధి)** సైబర్ భద్రతపై అవగాహన కల్పించేందుకు సైబర్ సెక్యూరిటీ శిక్షణ కార్యక్రమం శ్రీరంగాపురంలో మంగళవారం రోజు అధికారులు నిర్వహించారు. ఎమ్మెస్ఎంఇ ఫౌండేషన్ క్లస్టర్ సీనియర్ మేనేజర్ రాజ్ కుమార్ సైబర్ భద్రత ప్రాముఖ్యత గురించి వివరిస్తూ సురక్షిత పాస్వర్డ్,మోసపూరిత లింకులను ఏ విధంగా గుర్తించాలో,సురక్షిత డిజిటల్ లావాదేవీల వంటి వాటిలో జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వీజేఎంఎస్ చైర్మన్ డాక్టర్ కమర్ రహమాన్,మాజీ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్,సర్పంచ్ మదిలేటి,వికసిత్ భారత్ ట్రస్ట్ చైర్మన్ కోళ్ళ వెంకటేష్ ,ఉపసర్పంచ్ ఖాజా మరియు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ...



**శంకరపట్నం:ఫిబ్రవరి24(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం,కొత్త గట్టు,మెట్పల్లి,కేశవపట్నం, తాడికల్,కన్నాపూర్,వివిధ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ శ్రీనివాస్ ల సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎక్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. "సోల్జర్కు గన్ను– స్టూడెంట్కు పెన్ను" అనే నినాదంతో శ్రీ సురేష్ ఆత్మారామ్ మహరాజ్ స్ఫూర్తితో ఈ కార్యక్రమం చేపట్టబడిందని వారు తెలిపారు ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి కటాక్షం కలిగిన పెన్నులు మరియు ఎగ్జామ్ ప్యాడ్లను పంపిణీ చేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా,ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనాలని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ,పట్టుదల అవసరమని పేర్కొన్నారు. ఈ సహాయం వారి విద్యాభ్యాసానికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,అంతడుపుల శ్రీనివాస్,జూజురి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్మోహినిగా దర్శనమిచ్చిన లక్ష్మీ నరసింహుడు...



**–అశ్వ వాహన సేవలో స్వామివారి ఎదుర్కోళ్ల మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 7వ రోజు మంగళవారం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధన అనంతరం ఉదయం శ్రీ స్వామి వారిని జగన్మోహిని రూప శేవలో అలంకరించి భక్తుల దర్శనార్థం తిరువీధులలో ఊరేగింపు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీ పంచారాత్రాగమ శాస్త్రానుసారం ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు యజ్ఞాచార్యులు వేద పండితులు అర్చక బృందం పారాయణికులు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి జె. భవాని శంకర్ ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శ్రీ స్వామివారి అలంకార సేవను తన భుజస్కంధాలపై మోశారు. అనంతరం అర్చక స్వాములు జగన్మోహిని అలంకారం యొక్క విశిష్టతను శ్రీ స్వామివారి కల్యాణ మండపం వద్ద భక్తులకు వివరించారు. అశ్వ వాహన సేవ ఎదుర్కోళ్ల మహోత్సవ ప్రత్యేకత. బ్రహ్మోత్సవాల్లో శ్రీ స్వామి వారు అశ్వవాహన రూపుడై విచ్చేయుట జీవుల చంచల స్వభావమును దానిని తానే నియంత్రించగలనని అశ్వవాహనంపై విచ్చేసి భక్తకోటిని రక్షించి అనుగ్రహించుటకు ప్రత్యేకమైనది. బ్రహ్మోత్సవాలలో ప్రధానమైన ఘట్టముగా ఈ ఎదురుకోళ్లు వేడుకను నిర్వహించుతారు. భగవానుని వేడకొనే ప్రక్రియనే ఎదుర్కోలు అని ప్రసిద్ధి. అమ్మవారి పక్షాన ఆచార్య పురుషులు నిత్య ముక్తులు జీవకోటి పరస్పరము అమ్మవారి గుణములను పేర్కొనుచు పరమానంద బరితులగుట ఈ ఉత్సవ ప్రత్యేకత. వేదాంత దేశకులు శ్రీ పరాశర బట్టర్ వారు అమ్మవారి వైభవమును స్తుతిస్తూ అత్రావ తీర్యా ననులోచన గోచర్ భూ..అంటూ ఎక్కడో పరమపదములో పరమాత్మతో దివ్య తత్వమును అనుభవించు అమ్మవారు జీవకోటి రక్షణార్థము నేల మీదికి దిగిరావడం ఎంత ఆశ్చర్యకరమని అమ్మవారు దయా గుణ స్వరూపమును పేర్కొన్నది. పరమాత్మ అయిన శ్రీ స్వామి వారిని (వరుడిని) నీల మేఘ శాముడుగా నీలతోయదమధ్య స్థావిద్యుల్లే ఖవబాస్వర. అని ఉపనిషత్తులు పేర్కొనడం. మకర కుండలమయ కేయురాది విబూషితుడగు మనీ కిరీట దారి అశ్రిత జన రక్షక అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడని వివిధ స్తోత్రములలో ప్రార్థిస్తూ ఆనందమును అనుభవించు సన్నివేశం ఎంతో అపూర్వమైనది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిత్యారాధనల అనంతరం రాత్రి శ్రీ స్వామివారిని అశ్వవాహన సేవలో అలంకరించి ఎదురుకోళ్ల మహోత్సవమును ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు యజ్ఞాచార్యులు వేద పండితులు అర్చక బృందం పారాయణికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు ఉద్యోగ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభం అయిన శ్రీ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



**గజ్వేల్ ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలోని శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలం, వేద మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 8 గంటల నుండే ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అర్చక స్వాముల ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం మరియు అఖండ దీపారాధన, రక్షాబంధనం, మండప స్థాపన, కలశ స్థాపన, అమ్మవారి మూల విగ్రహాలకు విశేష పంచామృత అభిషేకము, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవత హవనం, ప్రధాన ఘట్టమైన అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించబడ్డాయి. గణపతి సహిత స్థాపిత దేవామూర్తుల పూజ, శ్రీ సూక్త, దుర్గా సూక్త సహిత అమ్మవారి మూలమంత్ర హవనం, గోపూజ, బలి ప్రధానం, పూర్ణాహుతి, కలశోద్వాసన మరియు ఆశీర్వచనం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో స్థానిక ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. త్రిశక్తి అమ్మవార్ల కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...



**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ...**


**రామాయంపేట ఫిబ్రవరి 24 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను ఇంటర్ పరీక్షలు ఏర్పాట్ల కోసం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 28 ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాటు అయినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు,త్రాగునీటి, విద్యుత్తు,మెడికల్ కిట్ అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షకు ముందు తర్వాత ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్ వాహనం ద్వారా పరీక్ష పేపర్లు తరలించాలన్నారు. విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలను చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ రజనీ , కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ పనులు ఎప్పుడు?



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఫిబ్రవరి 24 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం లక్ష్మీ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో అండర్ డ్రైనేజ్ పైప్లైన్ పనులు శంకుస్థాపన తర్వాత కూడా ప్రారంభం కాకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిన ఈ సమస్యపై సంబంధిత శాఖల నిర్లక్ష్యం స్పష్టంగా బయటపడుతోందని కాలనీవాసులు మండిపడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ చేత ఘనంగా శంకుస్థాపన జరిపి మూడు నెలలు గడిచినా, పనులు ప్రారంభం కాలేదని నివాసితులు వాపోతున్నారు. "శంకుస్థాపనలతో ఫోటోలు, ప్రకటనలకే పరిమితండ నేలమీద పని శూన్యం" అని వారు విమర్శిస్తున్నారు. కాలనీలో ప్రస్తుత పరిస్థితి దారుణంగా ఉంది. మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ దుర్వాసన వ్యాపిస్తోంది. వర్షాలు పడితే పరిస్థితి మరింత విషమిస్తోంది. నిల్వ నీటితో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, వైరల్ జ్వరాల భయం నెలకొంది. "ప్రతి రోజు ఉదయం ఇంటి బయటకు రావాలంటే మురుగు నీళ్లపై నడవాల్సిన పరిస్థితి. లక్ష్మీ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హెచ్చరిస్తూ, ఇంకా ఆలస్యం చేస్తే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుంది. ఆరోగ్య సమస్యలు తలెత్తితే బాధ్యత హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులదే అని స్పష్టం చేశారు. మూడు నెలలుగా శంకుస్థాపనకే పరిమితమైన ఈ అండర్ డ్రైనేజ్ ప్రాజెక్ట్ ఎప్పుడు భూమిపైకి వస్తుందో అధికారుల నిర్లక్ష్యానికి ఎప్పుడు ముగింపు పడుతుందో ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

# నేటి నుండి గోడుగుపల్లిలో అంగడి బజార్ ప్రారంభం




**దౌల్తాబాద్, ఫిబ్రవరి 24 మన వార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా గోడుగుపల్లి గ్రామంలో అంగడి బజార్ ఏర్పాటు చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి తెలిపారు. ఈ బజార్‌ను ఫిబ్రవరి 25వ తేదీ బుధవారం నుంచి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగడి బజార్ ఏర్పాటు గ్రామాభివృద్ధి దిశగా ఇది మరో ముందడుగుగా భావిస్తున్నామని గ్రామ ప్రజలు ఇప్పటివరకు కూరగాయల కోసం సమీప పట్టణాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోనే ప్రతీ బుధవారం అంగడి బజార్ నిర్వహించాలని నిర్ణయించామని. రైతులు నేరుగా తమ పంటలను తీసుకువచ్చి విక్రయించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ బజార్ ద్వారా గ్రామ ప్రజలకు తాజా కూరగాయలు సరసమైన ధరలకు లభించడంతో పాటు, రైతులకు మధ్యవర్తుల సమస్య లేకుండా ప్రత్యక్షంగా విక్రయించే అవకాశం లభించనుందన్నారు. స్థానిక రైతులు తమ పంటలకు తగిన ధర పొందాలన్నారు. అంగడి బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు హాజరవుతారని తెలిపారు..

## వేములవాడ ఎల్లారెడ్డిపేట కామారెడ్డి మీదుగా హైదరాబాద్ కు బస్సు నడపాలి



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 24 : (మన వార్తా ప్రతినిధి)** వేములవాడ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట కామారెడ్డి మీదుగా హైదరాబాద్ కు సిరిసిల్ల డిపో నుండి ఎక్స్ప్రెస్ బస్సు ను నడపాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బండలింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సా గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు,ను కలిసి విజ్ఞప్తి చేశారు వేరువేరుగా వినతి పత్రాలు సమర్పించారు,ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి, బొప్పాపూర్, ప్రాంతాల నుండి ప్రతిరోజు హైదరాబాదు,లో సాఫ్ట్వేర్ ఉద్యోగ వాణిజ్య వ్యాపార పరంగా వచ్చి వెళ్తుతుంటారని వారిని దృష్టిలో పెట్టుకొని జేబీఎస్ లో ఉదయం 9:00 గంటలకు ఉండే విధంగా సమయాన్ని కేటాయించి బస్సును నడపాలని వారు కోరారు వేములవాడ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ , సిద్దిపేట,మీదుగా సికింద్రాబాద్, కు ఎక్స్ప్రెస్ బస్సు ప్రతిరోజు నడపాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఒగ్గు బాలరాజు యాదవ్, లు మంత్రికి విజ్ఞప్తి చేశారు, రైతాంగానికి ప్రతిరోజు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి రావడానికి ఉపయోగపడే గొల్లపల్లి,నుండి అక్క పెల్లి,వరకు బీటీ రోడ్డు కు బ్రిడ్జి కి నిధులు మంజూరు చేయాలని కొండ రమేష్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ,విజ్ఞప్తి చేశారు, ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్, స్వయంగా కలిసి రెండవ విడుత ఎల్లారెడ్డిపేట మండలానికి అదనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని విజ్ఞప్తి చేయరా అనుకూలంగా స్పందించినట్లు ఆయన చెప్పారు,

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్



**రాయపోల్ ఫిబ్రవరి 24 (మన వార్త):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. ఏడాది పొడవునా కష్టపడి చదివిన విషయాలను నమ్మకంతో, సమయపాలనతో రాయాలని కోరారు. ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి సమాధానాలను స్పష్టంగా, సమగ్రంగా రాయాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు మానసిక ధైర్యం నూరిపోసి ప్రశాంత వాతావరణం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పరీక్షలు జీవితంలో ఒక దశ మాత్రమేనని, ఫలితాలు ఎలా వచ్చినా నిరుత్సాహపడకుండా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్ పరీక్షల్లో పాల్గొనే ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి తమ కుటుంబాలకు, ఉపాధ్యాయులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని మహమ్మద్ సుల్తాన ఉమర్ ఆకాంక్షించారు.

## పరిశ్రమలలో ప్రమాదాల నియంత్రణ చర్యలపై సమీక్ష...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24** జిల్లాలోని పరిశ్రమలలో , అగ్ని ప్రమాదాలు , పేలుళ్ళు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కంపెనీల యాజ మాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. మంగళ వారం రోజు వీడియో కాన్ఫ రెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ లతో కలసి పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు , పేలుళ్లను నివారించేందుకు తీసు కోవలిసిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలోని కర్మాగారాలు , పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు , పేలుళ్లను నివారించేందుకు తీసు కోవాల్సిన నివారణ చర్యలపై సమీక్షించారు. జిల్లాలోని రసాయన , బల్క్ డ్రగ్స్ , ప్రమాదకర (హాజర్ డౌస్) కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికుల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా , పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి , అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు , భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. అగ్ని ప్రమాదాలు మరియు పేలుళ్ల నివారణ చర్యలు , భద్రతా ప్రమాణాల కఠిన అమలు , కార్మికుల ప్రాణ భద్రత అంశాలపై సమగ్రంగా చర్చించి , వాటిని తప్పని సరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఏదైనా ప్రమాదం సంభవించిన సందర్భంలో స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని , విష పూరిత వాయువులు లేదా పొగ వల్ల చుట్టుపక్కల నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ప్రజలను సురక్షిత చర్యలు చేపట్టాలని సూచించారు. కార్మికుల ప్రాణాలు భద్రతకు తక్షణ ప్రమాదం ఏర్పడే పరిస్థితులు , అలాగే స్టీమ్కు ఆటో కట్-ఆఫ్ సిస్టం , రియాక్టర్లకు సేఫ్టీ వాల్వులు రప్చర్ డిస్కులు ఏర్పాటు చేయకపోవడం వంటి తీవ్రమైన భద్రతా లోపాలు మరియు చట్ట ఉల్లంఘనల నేపధ్యంలో బృందావన్ లేబరేటరీస్ అంతమ్మగూడెం, వి.జె సాయి కెమికల్స్ దోతి గూడెం కర్మాగారాలకు జారీ చేసిన నిషేధ ఉత్తర్వులు (ప్రోహిబిట్రి ఆర్డర్స్ మరియు ప్రాసిక్యూషన్ కు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి , డిఐసి రవీందర్ , జిల్లా ఫైర్ అధికారి సందేశ్ కుమార్ , వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ , నల్గొండ , డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బండలింగంపల్లి గ్రామములో 4 వార్డు ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు బోర్ వెల్ పంపు సెట్ ప్రారంభము చేసిన గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :24 మన వార్తా ప్రతినిధి** వార్డ్ సభ్యులు బొడ్డు జ్యోతి సుధాకర్ మార్పు దయాకర్ రెడ్డి గంగసరం శ్రీనివాస్ మార్పు బాలచందర్ రెడ్డి నాయకులు బాల్చందర్ యాదవ్ కొండ వెంకటరెడ్డి కొండే రాంరెడ్డి కొండే బాల్ రెడ్డి రామ్ రెడ్డి గంగసరం రాములు మాచర్ల ఎల్లం తోపిక్ గ్రామస్తులు పాల్గొన్నారు సర్పంచ్ కి పాలకవర్గానికి గారికి కృతజ్ఞతలు తెలిపారు వార్డు ప్రజలు

## రాజన్న సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి పైన హరిదాస్ నగర్ గ్రామంలో ఆటోను ఢీకొట్టిన కారు పలువురికి తీవ్ర గాయాలు



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :24 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండలం, హరిదాస్ నగర్ వద్ద అతివేగంగా అజాగ్రత్తగా దూసుకు వచ్చిన కారు ఆటోను ఢీకొట్టగా అందులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలు. ఆటోను ఢీ కొట్టి తప్పించుకుని వెళ్తున్న కారును వెంకటాపూర్ లో కారును అడ్డుకున్న గ్రామస్తులు, రాజన్న పేట్ కు చెందిన రెడ్డిమల్ల నర్సయ్య కు చెందిన ఆటో సిరిసిల్ల నుండి గొల్లపల్లి కి వస్తుండగా, కామారెడ్డి నుండి సిరిసిల్ల వైపు వెళుతున్న కారు హరిదాస్ నగర్ వద్ద అతివేగంతో వచ్చి ఆటోను ఢి కొట్టడంతో ఆటో బోల్తా పడి ఆటోలో ప్రయాణిస్తున్న వారికీ గాయాలు కావడంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఎవరికీ ప్రాణాపాయం లేనట్లు సమాచారం. ఢి కొట్టిన కారు సైతం ఎల్లారెడ్డి పేట్ కు చెందినదిగా సమాచారం సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారుల మెరుపు దాడులు



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :24 (మన వార్తా ప్రతినిధి)** వేములవాడ, కొనరావుపేట,చందుర్తి, రుద్రంగి, తంగళ్లపల్లి,ఎల్లారెడ్డిపేట, మండలాలలో ముమ్మర తనిఖీలు చేపట్టిన మోటారు వాహనంల తనిఖీ అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశాల మేరకు జిల్లాలో 15 వాహనములను వాహనములను సీజ్ చేసినట్టు తెలిపారు. సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి పాఠశాల విద్యార్థులను చేరవేసే డ్రైవర్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చినారు. ఇందులో ముఖ్యంగా పాఠశాలల పిల్లలను చేరవేసే వాహనములు అధికంగా ఉన్నట్టు తెలిపారు స్కూల్ పిల్లల ను చేరావేసే వాహన యజమానులకు డ్రైవర్లకు వాహన పరిమితికి మించి విద్యార్థులను తీసుకుని వెళ్ళద్దని,వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు టాక్స్, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా వాహనం వెంట ఉండాలని డ్రైవర్ యూనిఫార్మ్ తప్పని సరిగా ధరించాలని తెలిపారు. సరుకురవాణా వాహనాలు అధికాలోడ్డు వేస్తె కఠిన Myself ఉంటాయని డ్రైవర్ లైసెన్స్ సస్పెండ్ చేస్తామని తెలిపారు. ఇట్టి తనిఖీల్లో మోటారు వాహనముల తనిఖీ అధికారి వంశీధర్, సహాయక మోటారు వాహనముల తనిఖీ అధికారి పృధ్విరాజ్ వర్మ, రజని, కానిస్టేబుల్ రమ్య, సౌమ్య, ప్రశాంత్, ఎల్లేష్ పాలుగోన్నారు.

# జీపీఓలకు మొబైల్ యాప్ లు...



**–వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించిన అదరపు కలెక్టర్ భాస్కరరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24** పారదర్శకంగా , వేగవంతంగా అందించేందుకు కొత్త వ్యవస్థను తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్ తీసుకువచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా పౌరసేవల దరఖాస్తుల విచారణ కాగిత రహితం (పెపర్ లెస్) గా చేపట్టనుంది. ఆయా దరఖాస్తుల వివరాలపై రెవెన్యూ సిబ్బంది విచారణ తోపాటు ఇచ్చే నివేదిక ప్రక్రియ మొత్తం ఇక ఆన్లైన్లో కొన సాగనున్నది. ఇందు కోసం గ్రామ పాలనాధికారులకు (జీపీఓ) కొత్తగా మొబైల్ యాప్లను ప్రభుత్వం అందు బాటులోకి తీసుకువచ్చింది. గత కొంత కాలంగా యాదాద్రి భువనగిరి జిల్లా (5) గ్రామాల్లో జీపీఓల ద్వారా పైలట్ దరఖాస్తులపై మొబైల్ యాప్ పనితీరును రెవెన్యూ అధికారులు పరిశీలించారు. తద్వారా ఈ యాప్ ఆచరణలో సాంకేతికంగా తలెత్తుతున్న అంశాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అందుకనుణంగా మార్పులు చేర్పులు చేశారు. ప్రస్తుతం పైలట్ దశలో ఉన్న మొబైల్ యాప్లో సాంకేతిక అడ్డంకులన్నీ అధిగమించి పూర్తీ స్థాయి అప్లికేషను నేటి నుండి (జీపీఓ) లకి అందు బాటులో వచ్చింది , దీనిపై (జీపీఓ) లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , భువనగిరి ఆర్డీవో కృష్ణ రెడ్డి , జగన్ మోహన్ ప్రసాద్ , పరిపాలనాధికారి (మీసేవ) కల్లెక్టరేట్ , సాయి కుమార్ , ఇ-జిల్లా మేనేజర్ , అన్ని మండలాల తహసిల్దార్లు , రెవిన్యూ ఇన్స్పెక్టర్ , జీపీఓలు పాల్గొనడం జరిగింది.

# మిర్చి పంటపై బరకాలు

**వాజేడు పిబ్రవరి 24 మనవార్త** కల్లాల్లో అరబోసిన మిర్చి పంటపై వర్షం పడి తడవకుండా మిర్చి రైతులు కల్లాల్లో ఉన్న మిరపకాయలా రాశులపై బరకాలు వేశారు. ఆకాశంలో మబ్బులు,ఉరుములు శబ్దం చేస్తుండటంతో మూడు రోజుల పాటు వర్షం కురిసేలా ఉండటంతో మిర్చి పంట వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి పంటలకు నల్లి తెగుళ్ళు,వరంగల్,గుంటూరు మిర్చి మార్కెట్లల్లో రేటు తగ్గుతుందడంతో దిగులు చెందుతుంటే,వర్షం పడేలా ఉండడంతో రైతులు పంటను రక్షించుకోవాలని కల్లల్లో ఉన్న మిరపకాయ రాసులపై బరకాలు వేశారు.

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...




**–రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24** ఇంటర్ 10వ , తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు. ఇంటర్ , 10వ , తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని , రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచి వాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు , ఎస్ పి లు , విద్యాశాఖ అధికారులు , వైద్యశాఖ అధికారులు , ఆర్ టి సి అధికారులు , విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు , కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ , ద్వితీయ పరిక్షలు వుంటాయని , 10వ. తరగతి వార్షిక పరిక్షలు , మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని , ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు , పారిశుద్యం , వెలుతురు , సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు , పోలీస్ బందోబస్తు , ప్రశ్న , జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తర లించాలన్నారు. విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , అడిషనల్ ఎస్పి లక్ష్మీ నారాయణలతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వీసీ అనంతరం ఇంటర్మీడియట్ , ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ , పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత , తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొన సాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని , అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు , ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , ఇంటర్మీడియట్ అధికారి రమణి , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఎంతో మదర్ డైరీ పాలక వర్గం భేటీ...



**-మదర్ డైరీకి ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందుతాయి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24** మదర్ డైరీ పాలక వర్గం మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. నేడు జరిగిన భేటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ , నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం , మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ , నాగార్జున సాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి , మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , విజయ డైరీ గుత్తా అమిత్ రెడ్డిలు ఈ భేటిలో పాల్గొన్నడం జరిగింది. ఈ సందర్భంగా నార్మూల్ మదర్ డైరీ సంస్థ ప్రస్తుత స్థితిగతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి మదర్ డైరీ అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇవ్వడం జరిగింది.

## ఫ్యూచర్ ఇంజనీర్స్ లో ప్రతిభ చాటిన ఇల్లందకుంట విద్యార్థులు..

**ఇల్లందకుంట,ఫిబ్రవరి24( మన వార్త ప్రతినిధి):**అమెరికా ఇండియన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ ఇంజనీర్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట విద్యార్థులు మోషన్ డిటెక్టర్ అనే పరికరాన్ని తయారుచేసి హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో చేల్పూర్ లో నిర్వహించిన ఫ్యూచర్ ఇంజనీర్స్ కాంపిటీషన్ లో టి. సూర్య తేజ, 8 వ తరగతి, పి. శివరాం, 8 వ తరగతి విద్యార్థినిలు ప్రదర్శించిన మోషన్ డిటెక్టర్ ఆక్టివిటీ ద్వితీయ స్థానాన్ని సాధించారు. మండల విద్యాధికారి హుజురాబాద్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థినిలు బహుమతి అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మీన్ నజ్జీమ్ మాట్లాడుతూ మా విద్యార్థులు హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో ద్వితీయ స్థానాన్ని పొందడం చాలా సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో అమెరికా ఇండియన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేసి విద్యార్థులను ఇలాగే ప్రోత్సహిస్తామని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు జయప్రకాష్,వేణు ,సత్యం,సమిరెడ్డి,అన్నపూర్ణ,సురేష్, సిహెచ్ రామకృష్ణ, ఎం. ఐలయ్య,ఉమాదేవి పాల్గొన్నారు.




## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కౌన్సిలర్ కు సన్మానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి 11వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన పొనగంటి విష్ణువర్ధన్ ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం, కౌన్సిలర్ పొనగంటి విష్ణును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ వార్డు ప్రజలు నాపై నమ్మకంతో నన్ను గెలిపించినందుకు ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసి అందుబాటులో ఉండి వారికి సేవలందిస్తానని అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో 11వ వార్డు ను మున్సిపాలిటీలోనే ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పొనగంటి మల్లయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గాగిల్లపూర్ చిన్నకోడూరు ఆగని ఇసుక అక్రమ దందా



**బెజ్జంకి,ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకిమండల పరిధిలోని గాగీళ్లపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు ఇసుక మండలేతర ప్రాంతాలకు అక్రమ ఇసుక రవాణా జోరుగా తరలుతోంది. మంగళవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండంలోని గాగిల్లాపూర్ గ్రామ మోయతుమ్మెద వాగు నుంచి చిన్నకోడూరు మండల పరిధిలోని అయా గ్రామాలకు రవాణదారులు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. కోహెడ మండలం శనిగరం గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరును పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషనుకు తరలించారు. ఇసుకును అక్రమంగా రవాణ చేస్తే చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ అభిలాష్ తెలిపారు. అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టకపోవడంతోనే ఈ యొక్క ఇసుక అక్రమ దందా సాగుతోందని.. అధికారులు నిర్లక్ష్యం వీడి అరికట్టాలని వాగు పరివాహక రైతులు కోరుతున్నారు.

## నేలకొరిగిన మక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..



**ఇల్లందకుంట,ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం ఇల్లందకుంట, బూజునూరు, చిన్న కోమటిపల్లి, సిరిసేడు, టేకుర్తి గ్రామాలలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లందకుంటలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల వల్ల సుమారు 350 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం సేకరించి నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చింతల కౌశిక్, వెంకట్రాజ్యం, లచ్చయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్...



**వేములవాడ ఫిబ్రవరి 24 (మన వార్త )**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్ ఆది శ్రీనివాస్‌ను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై ఆశీర్వాదం అందించారని విప్ పేర్కొన్నారు. అదేవిధంగా, వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విప్ ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు..

## మహిళా న్యాయవాది పై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ



**వేములవాడ ఫిబ్రవరి 24 (మన వార్త )**నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న జి. కళ్యాణి పై దుండగులు ఈనెల 22న దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నినాదాలతో నిరసన తెలిపారు. సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ మహిళా న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల్ గౌడ్, పిట్టల మనోహర్ పెంటరాజు, కొడిమ్యాల పురుషోత్తం, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, స్రవంతి, అపర్ణ, నాయిమా నాసారి న్యాయవాదులు పాల్గొన్నారు.

## వేములవాడ న్యాయవాదుల సంఘం చారిత్రాత్మక నిర్ణయం



**వేములవాడ ఫిబ్రవరి 24 (మన వార్త )**మహిళా న్యాయవాదుల ప్రోత్సాహానికి వేములవాడ న్యాయవాదుల సంఘం కార్యవర్గ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. సంఘంలో మహిళా న్యాయవాదులకు ప్రత్యేకంగా నాలుగు పదవులను కల్పిస్తూ కార్యవర్గంలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం జరిగిందని, ఈ నిర్ణయం మహిళా న్యాయవాదుల సాధికారతకు, వారి నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ న్యాయవృత్తిలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని, మహిళా న్యాయవాదులకు సంఘంలో లైబ్రరీ, మహిళా ప్రతినిధి, సీనియర్ ఈసీ, జూనియర్ ఈసి మెంబర్లుగా ప్రత్యేక పోస్టులు కల్పించడం సంఘ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ నిర్ణయం ఇతర న్యాయవాదుల సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని, మహిళల భాగస్వామ్యం పెరగడం ద్వారా సంఘ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళా న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కట్కం జనార్దన్, జాయింట్ సెక్రటరీ సంపత్ గౌడ్, క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్, ట్రెజరర్ బొజ్జ మహేందర్, మహిళా ప్రతినిధి జక్కుల పద్మ, సీనియర్ కార్యవర్గ సభ్యులు తమ్మిరి అన్నపూర్ణ , గుడిపల్లి మహేష్, కనపర్తి రాజశేఖర్, గంప రమేష్, జూనియర్ కార్యవర్గ సభ్యులు బూర సరిత లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత పీర్ మహమ్మద్ కృషి..

### 11వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**వేములవాడ ఫిబ్రవరి 24 (మన వార్త )**వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పీర్ మహమ్మద్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీర్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో రూ. 6 లక్షల నిధులతో సుమారు 110 మీటర్ల పొడవున సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గత కొద్ది రోజులుగా సీసీ రోడ్డు లేక పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ విప్ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, సానుకూలంగా స్పందించి, సీసీ రోడ్డుకు శ్రీకారం చుట్టడం జరిగిందని స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా పడుతున్న రోడ్డు సమస్య పరిష్కారం అవడంతో, స్థానికంగా ఉండే వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీసీ రోడ్డు స్థాపనకు కృషిచేసిన ప్రభుత్వ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ నేత పీర్ మహమ్మద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**హైదరాబాద్/వేములవాడ,24 (మన వార్త )**వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు హైదరాబాద్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆలయ విస్తరణ, అభివృద్ధి మొత్తం నాలుగు దశల్లో రూ. 695 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో తొలి దశకు సంబంధించిన రూ. 111.25 కోట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం రాకముందే రూఫ్ లెవల్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు.వేములవాడ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంతం చేసి, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు.ఆలయ అభివృద్ధి పనుల వివరాలు శృంగేరి పీఠాధిపతి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.ఒకేసారి 500 మంది కూర్చునేలా నిత్య కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.మహా మండపం నిర్మాణంలో రాఫ్ట్ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని వివరించారు. నిత్య అన్నదాన సత్రం నిర్మాణాన్ని అన్ని వసతులతో చేపట్టాలని ఆదేశించారు దాతల సహకారంతో అన్నదాన సత్రానికి రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మొదటి విరాళంగా మంత్రి కొండా సురేఖ 25 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారు..విప్ ఆది శ్రీనివాస్ కొండా సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు.భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి చెరువు కట్టపై జరుగుతున్న ట్యాంక్ బండ్ పనుల పురోగతిపై మంత్రి కొండా సురేఖ వివరాలు తెలుసుకున్నారు.చిన్నపిల్లలతో వచ్చే తల్లులకోసం ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు..భక్తుల కోసం తగిన టాయిలెట్లు నిర్మించాలని సూచించారు. రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణకు ప్రత్యేక వెటర్నరీ డాక్టర్‌ను నియమించడంతో పాటు, భక్తుల కోసం పూర్తి స్థాయిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.దేవాలయంలో వాడిన పూలతో అగరబత్తీలు తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శ్రీశైలం దేవస్థానం తరహాలో శివ స్తోత్రాలతో మ్యూజిక్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, దేవాదాయశాఖ సలహాదారు గోవింద హరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కు సన్మానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**నూతన చైర్మెన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన మెప్మా సిబ్బంది.జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావేద్)లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, ఇల్లాలే ఇంటికి దీపం అని చెప్పారు.కావున మీరు ముందుండి మీ కుటుంబాన్ని మరియు మన జమ్మికుంట పట్టణం అభివృద్ధి పథంలో మీ పాత్ర కూడా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరి, సి.ఎల్. అర్పీలు జ్యోతి, మంజుల, అర్పిలు దేవేంద్ర, విజయ, సరళ లతో పాటు పలువురు ఆర్పీలు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది..

**- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

**- టిడబ్ల్యూజేఎఫ్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్...**



**కరీంనగర్,ఫిబ్రవరి 24 ( మన వార్త ప్రతినిధి):**సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 2026 డైరీ ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు. జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు భాద్యతగా ఉండాలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ లకు టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ని ఫెడరేషన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టిడబ్ల్యూజెఎఫ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర, జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..




**వీణవంక, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని డ్రైవర్,యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. కొండపాక గ్రామ శివారులో అక్రమంగా అనుమతి లేకుండా కొండపాక గ్రామానికీ చెందిన ట్రాక్టర్ డ్రైవర్ రాచర్ల సాగర్, ట్రాక్టర్ యజమాని మీరల హరీష్,.డ్రైవర్ ఎల్కపల్లి రాకేష్, ట్రాక్టర్ యజమాని కోలుగురి బుజ్జమ్మ, ట్రాక్టర్ యజమాని కోలుగురి రఘు లను పట్టుకొని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు..



**-సీఐ రామకృష్ణ...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**ఆటో,ట్రాలి,ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేస్తున్నట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు.రేపు 26వ తేదిన ఉదయం 11 గంటలకు కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆధ్వర్యంలో జమ్మికుంట వినాయక ఫంక్షన్ హాల్ లో మోటారు వాహనాల డ్రైవర్ల కొరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లకు కంటి పరీక్ష చేసి, అర్హులు అయిన వారికి ఉచిత కళ్ళజోడు కరీంనగర్ కమిషనర్ చేతుల మీదుగా పంపిణీ చేయబడునని తెలిపారు.కావున వాహన డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ రామకృష్ణ తెలిపారు.


## ఘనంగా మల్లిఖార్జున్ జన్మదిన వేడుకలు




**గజ్వేల్ ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రుడు ఉపాధ్యాయుడు మల్లికార్జున్ జన్మదిన సందర్భంగా తోటి మిత్రులతో కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ గురువుగా రాజకీయ నాయకులకు ఉత్తమ సలహాదారులుగా ఆపదలో ఉన్న వాళ్లకు సహాయం అందిస్తూ తనకంటూ మనం ఫౌండేషన్ సభ్యుడు గా సేవలు చేస్తూ ఒక గుర్తింపు పొందిన ఉపాధ్యాయుడు మల్లికార్జున్ అన్నారు పాల్గొన్న వారిలో వెంకటేష్ గౌడ్ ఆంజనేయులు భరత్ గౌడ్ అనిల్ ముదిరాజ్ జర్నలిస్ట్ బాల్ రాజ్ గౌడ్ పాల్గొన్నారు

## అనుమతి లేని కళాశాలలకు సహకరిస్తున్న డిఐఈఓ గోపాల్..!

- ప్రైవేట్ కళాశాలల యజమాన్యంతో కుమ్మక్కైన డిఐఈఓ గోపాల్...!
- డిఐఈఓ కి కాసులు ఇచ్చుకో అనుమతి లేని కళాశాలలు నడుపుకో...







**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 24, మనవార్త** డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డీఐఈఓ) గోపాల్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా పరిధిలో ప్రైవేట్ కళాశాలలు ఇష్టానుసారంగా నడుపుతున్నారు. ఒకటే అనుమతితో 2 లేదా 3 జూనియర్ కళాశాలలు నడుపుతున్నారు. ఇంటర్మీడియట్ బోర్డు విద్యా వ్యవస్థ వ్యాపారంగా మారిపోయింది. సంబంధిత జిల్లా ఉన్నతాధికారి గోపాల్ అనుమతి లేని కళాశాల యాజమాన్యాల వద్ద భారీగా కాసుల దండుకుని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు నిదర్శనంగా భీమారం లో ఉన్నటువంటి అవని జూనియర్ కళాశాల. 38245 కోడ్ నెంబర్ తో మెయిన్ బ్రాంచ్ భీమారం లో కొనసాగుతోంది. అంతేకాకుండా ప్రభుత్వ నిబంధనలతో పని లేకుండా, చింతగట్టు రోడ్డు ఓఆర్ఆర్ పక్కన ప్రాంతంలో మరొక బాలుర కళాశాలను నడుపుతున్నారనీ ఇంటర్మీడియట్ ఉన్నత అధికారిని వివరణ కోరితే అనుమతులు ఉన్న కళాశాలలు మాత్రమే పర్యవేక్షిస్తాం, అనుమతులు లేని వాటితో తమకు సంబంధం లేదని చెప్తున్న అధికారులు. అనుమతి 1 కళాశాలలు 2 ఏంటని పలువురు అభిప్రాయపడుతున్నారు. హనుమకొండ (డిఐఈఓ, ఇంచార్జి ఆర్.జే.డి) అలాంటిదేమీ లేదంటున్నారు. మరి అనుమతులు లేకుండా కొనసాగుతున్న జూనియర్ కళాశాలలపై పట్టింపు చేయాల్సిన అధికారులెవరూ అనే సందర్భం ప్రశ్నార్థకమైంది. ఇప్పటికైనా డిఐఈఓ గోపాల్ జిల్లాలో అనుమతి లేని కళాశాలల పై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, లేదంటే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు



**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలు మరోసారి స్వల్పంగా పెరిగాయి. ఫిబ్రవరి 24, 2026 నాటి అధికారిక లెక్కల ప్రకారం 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర ఒక గ్రాముకు రూ. 16,136గా నమోదైంది. నిన్నటి ధరతో పోలిస్తే ఒక రూపాయి పెరుగుదల కనిపించింది. 8 గ్రాములు (ఒక తులం) ధర రూ. 1,29,088కు చేరగా, 10 గ్రాముల ధర రూ. 1,61,360గా ఉంది. 100 గ్రాముల బంగారం ధర రూ. 16,13,600కు చేరుకుంది. ఇదే విధంగా ఆభరణాల తయారీలో విస్తృతంగా ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాముకు రూ. 14,791గా నమోదైంది. 8 గ్రాముల ధర రూ. 1,18,328, 10 గ్రాముల ధర రూ. 1,47,910, 100 గ్రాముల ధర రూ. 14,79,100గా కొనసాగుతోంది. అదేవిధంగా 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాముకు రూ. 12,102గా ఉంది.హైదరాబాద్‌లో బంగారం ధరలు ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలపై ఆధారపడి మారుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా పసిడి ధరల్లో వచ్చే హెచ్చుతగ్గులు, ద్రవ్యోల్బణ ప్రభావం, అమెరికా డాలర్ విలువ మార్పులు, కేంద్ర బ్యాంకుల బంగారు నిల్వలు వంటి అంశాలు స్థానిక ధరలను ప్రభావితం చేస్తాయి. వడ్డీ రేట్ల మార్పులు, ఆర్థిక అస్థిరత, పండుగల సమయంలో ఆభరణాలపై పెరుగుతున్న డిమాండ్ కూడా ధరల పెరుగుదలకు కారణమవుతాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పసిడి ధరలు గరిష్ట స్థాయిలో కొనసాగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు, వినియోగదారులు రోజువారీ ధరలను గమనిస్తూ జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవడం మంచిదని మార్కెట్ వర్గాలు సూచిస్తున్నాయి.

# ‘ఆదిత్య 999 మ్యాక్స్’తో హీరోగా

## మోక్షజ్ఞ ఎంట్రీ మూవీపై క్రేజీ అప్‌డేట్..!



**హైదరాబాద్** నందమూరి కుటుంబం నుంచి మరో వారసుడి ఎంట్రీకి రంగం సిద్ధమైంది. నందమూరి మోక్షజ్ఞ తన తొలి చిత్రంగా ‘ఆదిత్య 999 మ్యాక్స్’ ద్వారా హీరోగా పరిచయం కానున్నారు. ఈ చిత్రం 1991లో విడుదలై తెలుగు చిత్రసీమలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆదిత్య 369కు కొనసాగింపుగా రూపొందనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించనున్నారు.‘ఆదిత్య 369’ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో అప్పట్లో సంచలనం సృష్టించిన చిత్రం. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా రూపొందుతున్న ‘ఆదిత్య 999 మ్యాక్స్’పై భారీ అంచనాలు నెలకొన్నాయి. నందమూరి అభిమానులతో పాటు సినీ వర్గాల్లోనూ ఈ ప్రాజెక్ట్ హాట్ టాపిక్‌గా మారింది.సినిమా కథా రచన పూర్తయిందని సమాచారం. ప్రస్తుతం నిర్మాణానికి ముందు జరిగే పనులు తుది దశకు చేరుకున్నాయి. మార్చి నెలలో చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. భారీ సెట్స్, ఆధునిక దృశ్య సాంకేతికత, కాలయానం నేపథ్యంతో ఈ చిత్రం రూపొందనుందనే ప్రచారం వినిపిస్తోంది. ముఖ్యంగా మోక్షజ్ఞ రూపానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆయనను ఆధునిక, స్టైలిష్ అవతారంలో ప్రేక్షకులకు పరిచయం చేయాలని యూనిట్ భావిస్తోంది.ఇటీవల తన కుమారుడి ఎంట్రీపై స్పందించిన నందమూరి బాలకృష్ణ, “మోక్షజ్ఞను ఎలా పరిచయం చేయాలో నాకు తెలుసు. అతని కోసం ఐదు ఆరు కథలు సిద్ధంగా ఉన్నాయి” అంటూ ధీమా వ్యక్తం చేశారు. దీంతో ఈ ఎంట్రీ ప్రత్యేకంగా ఉండబోతుందని అభిమానులు భావిస్తున్నారు.ఈ చిత్రానికి సంభాషణలు ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా అందిస్తున్నారు. ఆయన పదునైన మాటలు, భావోద్వేగాన్ని కలగలిపే శైలి ఈ ప్రాజెక్ట్‌కు మరింత బలం చేకూర్చనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.మొత్తానికి, ‘ఆదిత్య 999 మ్యాక్స్’తో నందమూరి మోక్షజ్ఞ గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతుండటంతో తెలుగు చిత్రసీమలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతున్నట్టు కనిపిస్తోంది. అధికారిక ప్రకటన వెలువడితే ఈ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత రానుంది.

# నాని సుజీత్ కలయికలో ‘బ్లడీ రోమియో’..




**హైదరాబాద్** న్యాచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు వరుసగా ఆనందకర వార్తలు అందుతున్నాయి. ఇప్పటికే ది ప్యారడైజ్ అప్‌డేట్‌తో ఉత్సాహంలో ఉన్న అభిమానులకు, ఇప్పుడు దర్శకుడు సుజీత్తో కలిసి నాని చేయబోతున్న 32వ చిత్రం ‘బ్లడీ రోమియో’ ప్రకటన వీడియో మరో ఉత్సాహాన్ని నింపింది.కొంతకాలం క్రితమే ప్రకటించిన ఈ ప్రాజెక్ట్ అనేక కారణాల వల్ల ఆలస్యమైంది. అయితే నాని పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేకంగా ప్రకటన వీడియోను విడుదల చేసింది. ‘ఓజీ’ తర్వాత సుజీత్ రూపొందిస్తున్న చిత్రం కావడం, నాని వంటి ప్రతిభావంతుడితో కలయిక కావడంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి.ఈ చిత్రం ‘ఓజీ’ ప్రపంచానికి చెందినది కాదని, కానీ సుజీత్ తొలి చిత్రం రన్ రాజా రన్ తరహాలో స్టైలిష్ యాక్షన్, హాస్య అంశాలతో కూడిన గాఢమైన నేర హాస్య కథగా తెరకెక్కనుందని సమాచారం. ఇందులో నాని వంటకారుడి పాత్రలో కనిపిస్తూ, గ్యాంగ్‌స్టర్‌గా విభిన్న కోణంలో దర్శనమివ్వనున్నట్లు తెలుస్తోంది.నాని సరసన కథానాయికగా త్రిప్తి డిమ్రి లేదా పూజా హెగ్డే పేర్లు పరిశీలనలో ఉన్నాయని సమాచారం. అలాగే మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించే అవకాశముంది.మొదట ఈ చిత్రాన్ని డి.వి.వి. ఎంటర్టైన్మెంట్స్ నిర్మించాల్సి ఉండగా, ప్రస్తుతం నిహారిక ఎంటర్టైన్మెంట్స్తో పాటు నాని సొంత సంస్థ యునానిమస్ ప్రొడక్షన్స్ నిర్మాణ బాధ్యతలు చేపట్టాయి.డిసెంబర్ నెలలో చిత్రీకరణ ప్రారంభించి, 2026 డిసెంబర్‌లో క్రిస్మస్ సందర్భంగా విడుదల చేయాలని చిత్ర బృందం యోచిస్తోంది. మొత్తంగా నాని సుజీత్ కలయికలో వస్తున్న ‘బ్లడీ రోమియో’పై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది.

# మహిళల టీ20 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల..




**లండన్** మహిళల క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పొట్టి ప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి అధికారికంగా విడుదల చేసింది. జూన్ 12 నుంచి జూలై 5 వరకు ఇంగ్లండ్ వేదికగా జరిగే ఈ మహా టోర్నీ ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులను అలరించనుంది. పురుషుల టోర్నీ ముగిసిన కొద్ది నెలల్లోనే మహిళల సమరం ప్రారంభం కావడం విశేషం. దీంతో ఈ ఏడాది క్రికెట్ అభిమానులకు వరుస పండుగలే అన్నట్లుంది.గ్రూప్ బీలో ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టు, న్యూజిలాండ్ మహిళల క్రికెట్ జట్టు, వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టు, శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు, ఐర్లాండ్ మహిళల క్రికెట్ జట్టు, స్కాట్లాండ్ మహిళల క్రికెట్ జట్టు తలపడనున్నాయి. ఆతిథ్య జట్టు ఇంగ్లండ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.జూన్ 12న ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ఇంగ్లండ్–శ్రీలంక జట్ల మధ్య ప్రారంభ మ్యాచ్ జరుగుతుంది. ఇక అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న భారత్–పాకిస్థాన్ మ్యాచ్ జూన్ 14న జరగనుంది. ఈ పోరు ఎప్పటిలాగే ఉత్కంఠభరితంగా ఉండనుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రెండు జట్ల మధ్య పోటీకి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక ఆదరణ ఉంటుంది.టోర్నీలో మొత్తం 33 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. లీగ్ దశ, సెమీఫైనల్ పోటీలు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లే, హ్యాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్, ది ఓవల్ వంటి ప్రఖ్యాత మైదానాల్లో జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్‌ను ప్రతిష్టాత్మకమైన లార్డ్స్ మైదానంలో నిర్వహించనున్నారు. ప్రపంచకప్ ఫైనల్‌కు లార్డ్స్ వేదిక కావడం ఈ టోర్నీకి మరింత ప్రతిష్టను తీసుకొచ్చింది.ఈ టోర్నీ మహిళల క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం తీసుకురావడంలో కీలకంగా మారనుంది. గత కొన్నేళ్లుగా మహిళల క్రికెట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతోంది. భారీ ప్రేక్షకాదరణ, ప్రసార హక్కుల విలువ పెరగడం, ప్రొఫెషనల్ లీగ్‌ల వృద్ధి ఇవి మహిళల క్రికెట్ స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్తున్నాయి.భారత్ జట్టు గత టోర్నీల్లో మంచి ప్రదర్శన చేసినప్పటికీ టైటిల్ దక్కించుకోలేకపోయింది. ఈసారి బలమైన జట్టుతో బరిలోకి దిగనున్న భారత మహిళలు ట్రోఫీపై కన్నేశాయి. ముఖ్యంగా జూన్ 14న జరిగే భారత్–పాకిస్థాన్ పోరు టోర్నీకి కీలక మలుపు కావచ్చని భావిస్తున్నారు.మొత్తానికి, జూన్ నుంచి జూలై వరకు సాగనున్న ఈ మహా సమరం ప్రపంచ క్రికెట్ అభిమానులను మంత్ర ముగ్ధులను చేయనుందని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మహిళల క్రికెట్‌లో కొత్త చరిత్ర సృష్టించే సమయం దగ్గరపడుతోంది.

# విండీస్ భారీ విజయంతో టీమిండియాకు చిక్కులు..




**ముంబై** పొట్టి ప్రపంచకప్ సూపర్ ఎనిమిది దశలో సమీకరణాలు రోజురోజుకూ క్లిష్టమవుతున్నాయి. తాజాగా వెస్టిండీస్ క్రికెట్ జట్టు జింబాబ్వేపై 107 పరుగుల భారీ తేడాతో గెలవడం గ్రూప్ పరిస్థితులను పూర్తిగా మార్చేసింది. ఈ ఫలితంతో భారత్ క్రికెట్ జట్టు సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి.ఇప్పటికే దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు చేతిలో ఓటమితో ఒత్తిడిలో ఉన్న భారత్‌కు, విండీస్ భారీ విజయం మరో దెబ్బలా మారింది. ముఖ్యంగా నెట్ రన్ రేట్ పరంగా విండీస్ దూసుకెళ్లడంతో భారత్‌కు ఇక మిగిలిన మ్యాచ్‌లు అత్యంత కీలకంగా మారాయి. కేవలం గెలవడం సరిపోదు, భారీ తేడాతో గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.సమీకరణం ఒకటి: భారత్ రెండు మ్యాచ్‌లు గెలిస్తే భారత్ జింబాబ్వే, విండీస్‌పై గెలిస్తే నాలుగు పాయింట్లు సంపాదిస్తుంది. ఒకవేళ దక్షిణాఫ్రికా తమ మిగిలిన మ్యాచ్‌లలో విజయాలు సాధిస్తే, భారత్ రెండో స్థానంతో సెమీస్‌కు చేరే అవకాశం ఉంటుంది. అయితే దక్షిణాఫ్రికా విండీస్ చేతిలో ఓడిపోతే, భారత్–దక్షిణాఫ్రికా–విండీస్ మూడు జట్లు సమాన పాయింట్లతో నిలిచే అవకాశం ఉంది. అప్పుడు నెట్ రన్ రేట్ కీలకంగా మారుతుంది. భారత్ భారీ తేడాతో గెలవకపోతే సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.సమీకరణం రెండు: భారత్ ఒక్క మ్యాచ్ మాత్రమే గెలిస్తే భారత్ ఒకే మ్యాచ్ గెలిస్తే పరిస్థితి మరింత క్లిష్టమవుతుంది. ఆ గెలుపు తప్పనిసరిగా విండీస్‌పై ఉండాలి. విండీస్‌ను ఓడించి, జింబాబ్వే చేతిలో ఓడిపోతే పరిస్థితి గందరగోళంగా మారుతుంది. దక్షిణాఫ్రికా తమ మ్యాచ్‌లు గెలిస్తే, పాయింట్ల పట్టికలో మూడు జట్లు సమంగా నిలిచే అవకాశం ఉంది. అప్పుడు మళ్లీ నెట్ రన్ రేట్ ఆధారంగానే నిర్ణయం తీసుకోబడుతుంది. దక్షిణాఫ్రికా–విండీస్ పోరు కీలకం గ్రూప్‌లో అత్యంత ప్రభావం చూపే మ్యాచ్ దక్షిణాఫ్రికా–విండీస్ మధ్య జరగనుంది. ఈ పోటీలో దక్షిణాఫ్రికా గెలిస్తే భారత్‌కు మార్గం కొంత సులభమవుతుంది. విండీస్ గెలిస్తే మాత్రం భారత్‌పై ఒత్తిడి మరింత పెరుగుతుంది.ప్రస్తుతం భారత్‌కు స్పష్టమైన లక్ష్యం ఒక్కటే – మిగిలిన మ్యాచ్‌లలో భారీ విజయాలు సాధించడం. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమన్వయం మెరుగుపరుచుకుని నెట్ రన్ రేట్ పెంచుకోవాలి. చిన్న తేడాతో గెలిస్తే సరిపోదు.మొత్తానికి, విండీస్ ఘన విజయం సూపర్ ఎనిమిది దశలో ఉత్కంఠను మరింత పెంచింది. సెమీఫైనల్ రేసు చివరి వరకు ఉత్కంఠభరితంగా కొనసాగే అవకాశం ఉంది. భారత్ తన అదృష్టాన్ని తానే నిర్మించుకోవాలంటే మిగిలిన పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపాల్సిందే.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com